తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం

### - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ వెల్లడించారు. ఆదివారం ఆమె సూళ్లూరులోని నాగరాజపురాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ నాగరాజపురంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే వీలున్నప్పుడల్లా పట్టణంలోని వార్డులను సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, మాధవనాయుడు, పిట్ల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషన్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువనేతకు శివరాత్రి ఆహ్వానం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆదివారం నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన సాంకేతిక విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ బాబును స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఇఓ టి.బాపిరెడ్డి, తెలుగుదేశం నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, డాక్టర్ కృష్ణయాదవ్‌లు కలసి స్వాగతం పలికారు. గత ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నారాలోకేష్ 'యువగళం' పాదయాత్ర సాగింది. అప్పటిలో పాలకులు ఆయనను ఆలయం వైపు నుంచి వెళ్ళటానికి పోలీసులు అనుమతించాలేదు. ఆదివారం ఆయనకు ఆహ్వాన పత్రిక అందిస్తూ ఉత్సవాలకు హాజరై కొత్తదనాన్ని ఆపాదించాలని కోరారు. అయితే లోకేష్ శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి భుజం తట్టి గో అహెడ్ అంటూ సంకేతాలిచ్చినట్లు సమాచారం.

## కల్తీనెయ్యి సూత్రధారులే

# ఇక కీలకం!

### -ఆ ఇద్దరికీ నోటీసులు జారీకి చర్యలు

**తిరుమల లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి కేసులో పాత్రధారులను కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తున్న సిబిఐ సిట్ అధికారులు ఇప్పుడు అసలు కీలక సూత్రధారుల్ని పట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే తమవద్ద ఉన్న ఆధారాలతో మరిన్ని సమాధానం రాబట్టిన సిట్ అధికారులు ఇద్దరిని కీలకసూత్రధారులుగా ప్రస్తుతానికి నిర్ధారించింది. ఆ ఇద్దరికీ సోమవారం నోటీసులు జారీచేసి 18వతేదీ మంగళవారం విచారణకు పిలుస్తోందనేది సమాచారం తెలుస్తోంది.**

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 16ప్రభాతవార్త:

కల్తీనెయ్యి వినియోగించారనే సంచలన బాగోతంలో పలు రకాలుగా పలు కీలక విషయాలు తెలిసినా ప్రత్యేకంగా నలుగురిని అరెస్టుచేసి రిమాండ్ నుండి కస్టడీకి తీసుకుని మూడురోజులుగా లోతుగా విచారణ చేపడుతున్నారు. సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురళీరాంభా ప్రశ్నలతో కూడిన విచారణ చేపట్టారు. విచారణలో చాలావరకు పొంతనలేని సమాధానాలు ఇవ్వడం, తమకు గుర్తులేదు,



అప్పట్లో ఎవరో చెప్పారు, మేం నెయ్యిపంపాము అనే వివరాలు ఇవ్వడంతో సిబిఐ సిట్ అధికారులు ఖంగుతినే పరిస్థితి నెలకొంది. వేర్వేరుగా విచారణ చేస్తున్నా సమాధానాలు రాబట్టడంలో కొంత సహనంతో వ్యవహరి స్తున్నారని తెలుస్తోంది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల నుండి కమీషన్లు ఇచ్చుకున్నారా? ఇందుకు ఎవరు కీలకంగా వ్యవహరించారని సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది. కల్తీనెయ్యికి సూత్రధారులు తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. మూడవరోజు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుపతిలోని సిట్ కార్యాలయంలో నలుగురు నిందితులను పలువురు సిఐలు, డిఎస్పీలు విడతలవారీగా విచారణ చేశారు. టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగం అధికారులు కల్తీనెయ్యిని ఎందుకు అడగలేదని సమాధానాలు రాబట్టారు. టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు రాబట్టారు. ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు టిటిడికి నెయ్యిసరఫరాలో కల్తీ ఎలా జరిగిందనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌ను వెల్లడించారు. ఇప్పుడు గత టిటిడి బోర్డు పెద్దలకు, గత అధికారులకు నోటీసులు జారీ చేయనున్నారు. తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీ నుండి సరఫరా కావాల్సిన నెయ్యి ట్యాంకర్ నెల్లూరులోని వైష్ణవి డైరీనుండి ఎందుకు సరఫరా చేశారనే కోణంలో ఆదివారం సిట్ బృందం వివరాలు రాబట్టారు. అసలు ట్యాంకర్లు పంపలేదని ఏఆర్ డైరీ చెబుతున్నా నాలుగుసార్లు కల్తీనెయ్యి ఎందుకు తిప్పిపంపారనే ప్రశ్నకు సమాధానం రాలేదు. అయితే నాణ్యత నిర్ధారణ పరీక్షల తరువాత టిటిడికి నెయ్యిసరఫరా చేశామని, గత 25సంవత్సరాలుగా డైరీ సేవలందిస్తున్నామని, ఇలాంటి ఆరోపణలు రాలేదని సిబిఐ సిట్‌కు చెప్పడం మరింత అనుమానాలు కలిగిస్తోంది.

## స్వర్ణరథంపై విహరించిన

# విఘ్ననాధుడు






కాణిపాకం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆదివారం రాత్రి సిద్ధి బుద్ధి సమేతుడైన గణనాధుడు సర్వాలంకృతుడై స్వర్ణరథంపై అధిరోహించి ఆలయ మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయహస్తం అందించారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం సంకటహర చతుర్థి రోజున రాత్రి స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ఉదయం 10 గంటలకు సాయంత్రం 5 గంటలకు సంకటహర చతుర్థి వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి స్వర్ణ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి సర్వాంగ సుందర ంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాల నడుమ మిరమిట్లు గొలుపుతున్న అలంకరించిన స్వర్ణరథంపై వుంచి మరోమారు అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ మాడా వీధుల్లో స్వామి, అమ్మవార్లను ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ప్రసాద్, సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, రవి, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జీబీఎస్‌తో ఆసుపత్రుల్లో కిట కిట

కోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

జీబీఎస్ (గులియన్ బరీ సింగ్రోమ్) అనే నరాల సంబంధిత వ్యాధితో ఆటు ప్రభుత్వ ఆసుపత్రికి ఇటు ప్రవేటు ఆసుపత్రులకి బాధితులు పరుగులు తీస్తున్నారు. కోట మండలంలో ఆ వ్యాధితో రెండు నెలల నుంచి అనేక మంది బాధపడు తున్నా రు. గూడలికి చెందిన పెంచలయ్య ఈ వ్యాధి సోకి ఆసుపత్రు లకి వేళ్లి చూపించుకున్న ఆయనలో మార్పు కనబడుతూ ఉన్న మళ్లీ నరాల వ్యాధితో అల్లాడి పోతున్నారు. తాను ప్రవేటు ఆసుపత్రికి వేళ్లి వైద్యం చేయించుకున్నాని చెప్పారు. అయితే మాత్రలు మింగిన సేపు నరాలు నొప్పులు రావడం లేదని చెప్పారు. చెందోడుకి చెందిన ఈరశలమ్మ, వెంకటేశ్వర్లు, నాగేం ద్రలు, గూడలి వెంకన్నపాళెం, బాలిరెడ్డి పాళెం, గంగనపాలెం తదితర గ్రామాల్లో ఈ వ్యాధిన పడ్డ ప్రజలు నెలల తరబడి బాధపడుతున్నారు. కోట ప్రభుత్వ ఆసుపత్రికి రోజు ఈ నరాల జబ్బుతో ఒకరు, ఇద్దరు వస్తూనే ఉన్నారు. ఈ వ్యాధి తోలుత జ్వరం రావడం, వేళ్ల మడమలు, మణికట్టు వంటి చోట్ల సూదులతో పొడుసున్నట్లు అనిపించడం, కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం కాళ్ల నొప్పుల రావడం జరుగు తోంది. కోటలో ఆ వ్యాధి నయం కాకపోవడంతో కొందరు గూడూరుకి వేళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఈ వ్యాధి సోకిన వారు రెండు నెలల తరువాత కోలుకొంటారని వైద్యులు చెప్పారు.

# పీజీఆర్ఎస్ అర్జీలకు పరిష్కారం ఎక్కడ...?

### వారం వారం పెరుగుతూనే ఉన్న అర్జీదారులు, ఫిర్యాదుదారుల సంఖ్య
### గ్రామీణ, మండల, డివిజన్ స్థాయిల్లో ఇస్తున్న అర్జీలకు జరగని న్యాయం




కలెక్టరేట్ క్యూ కట్టిన అర్జీదారులు (ఫైల్ ఫోటో)

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అర్జీదారులు, ఫిర్యాదుదారులు కుప్పలు తెప్పలుగా వస్తున్నారు... వెళుతున్నారు. వారం వారం వారి సంఖ్య పెరుగుతూనే వస్తోంది. తగ్గడం లేదనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీలను పక్కన బెడితే గ్రామీణ, మండల, డివిజన్ స్థాయిల్లో ఇస్తున్న అర్జీదారుల, ఫిర్యాదుదారుల అర్జీలకు సరైనా న్యాయం జరగడం లేదనే వాదనలు కూడా ఫిర్యాదు దారులు, అర్జీదారుల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్జీదారుడు తాను ఇచ్చిన అర్జీ సమస్యకు పరిష్కారం కాకపోవడంతో పీజీఆర్ఎస్‌కు కనీసం రెండు, మూడు ఆపై ఎక్కువ అర్జీలు ఇస్తున్న సందర్భాలు కూడా లేకపోలేదు. దీంతో అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి బస్సులు, రైలు, ఆటోలు, జీపులు, ద్విచక్రవాహనాల్లో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అర్జీలను చేతపట్టుకుని తిరుపతి జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి కలెక్టర్, జేసీ, డీఆర్వో, డెప్యూటీ కలెక్టర్లకు ఆ అర్జీలు ఇవ్వాలంటే తల ప్రాణ తోకకు వస్తోందన్న ఆవేదనలు వారి నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి గ్రామీణ, మండల, డివిజన్ స్థాయిల్లో జరుగుతున్నాయంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఒకానొక దశలో కలెక్టరేట్‌కు వచ్చి క్యూలైన్‌లో బాధితులు వేచి ఉండడం చూసి కొంత మంది అర్జీదారులు, ఫిర్యాదుదారులు ఇళ్ళకు తిరుగు ముఖం అయిన సందర్భాలు అనేకం. అయితే గ్రామీణ, మండల, డివిజన్ స్థాయిల్లో ఆ పరిస్థితి ఉండక పోవచ్చు. ఎందుకంటే క్రింది స్థాయిలోనే వారి అర్జీలకు న్యాయం జరిగితే, జిల్లా స్థాయికి వెళ్ళి కలెక్టర్‌ను కలవాల్సిన అవసరం లేదు. అలా లేక పోవడంతో కలెక్టరేట్ పీజీఆర్ఎస్ అర్జీదారులు, ఫిర్యాదు దారులతో కిటకిటలాడుతోందని చెప్పక తప్పదు. ఒక పక్క సీఎం, డెప్యూటీ సీఎం, కలెక్టర్, జేసీ, డెప్యూటీ కలెక్టర్లు, జిల్లా యంత్రాంగం పదే పదే గ్రామీణ, మండల, డివిజన్ స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీనీ త్వరితగతిన ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం సకాలంలో పరిష్కరించాలని, ప్రతి అర్జీదారుడికి న్యాయం చేయాలని సభలు, సమావేశాల ద్వారా క్రింది స్థాయి అధికారులు, సిబ్బందికి నిత్యం ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. అయితే గ్రామీణ స్థాయిలో క్రింది స్థాయి సిబ్బంది, మండల, డివిజన్ స్థాయి అధికారులు, సిబ్బంది బేఖాతరు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తం మీద ఇప్పటి వరకు పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలను క్రింది స్థాయిలో ఏఏ అధికారి ఎన్ని సమస్యలను పరిష్కరించారో, ఎన్ని సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయో ఎవరికీ తెలియని అంతుపట్టని రహస్యం. అంతే కాకుండా క్రింది స్థాయి అధికారులు, సిబ్బందిపై కలెక్టర్ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. క్షేత్ర స్థాయి సిబ్బందికి పనిష్‌మెంట్ ఇచ్చిన సందర్భాలు కూడా లేదు. కలెక్టర్ కేవలం వార్నింగ్‌లతో క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందిని సరిపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది బేఖాతరు చేస్తుండడంతో పీజీఆర్ఎస్‌కు వస్తున్న అర్జీదారులు, ఫిర్యాదుదారులు అవస్థలు పడుతున్నారు.

## చంద్రగిరిలో జల్లికట్టు సంబరాలు



చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

చంద్రగిరిలో ఆదివారం జరిగిన జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటాయి. జల్లికట్టు సంబరాల నిర్వహణలో.. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగే జల్లికట్టు అంటారు. ఈ క్రమంలో పాడిరైతు తన ఎద్దు కొమ్ములకు ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని కట్టీ జనంలోకి వదలిపెడతాడు. తన ఎద్దు కొమ్ములకు కట్టిన పట్టీని గెలుచుకున్న వారికి తగిన పారితోషికం అందిస్తానని ప్రకటిస్తాడు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగిత్తలను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే ప్రాణాలను సైతం లెక్క చేయక బరిలోనిలిచి సత్తా చాటుకున్నారు. జల్లికట్టు సంబరాలలో హీరో మంచు మనోజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎవరి స్థాయిలో వారు తమతమ పలుకుబడి, జల్లికట్టుపై గల అభిమానంతో బ్యాండుభాజాలు, బాణాసంచా పేలుళ్ళ నడుమ అనేక వ్యయప్రయాసలకు ఓర్చుకుని ఊరేగింపుగా పాడిపాశువులను జల్లికట్టు సంబరాలకు తీసుకువచ్చారు. పోటెత్తిన యువకులతో చంద్రగిరి జనసంద్రంను తలపించింది.

# మా సంగతి తేల్చండి !

### -ఓటేసిన వైసిపి కార్పొరేటర్లు ధీనస్థితి
### -నేడు సిఎం చంద్రబాబు నిర్ణయంపై ఆశలు



ప్రభాతవార్త-తిరుపతి:

ఒక్కడితో "పట్టు" సాధించుకున్న తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో కూటమి పార్టీల నాయకుల తీరుపై ఇప్పుడు వైసిపి కార్పొరేటర్లు కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిల్‌లో అసలు బలం లేని టిడిపి వైసిపి కార్పొరేటర్ల మద్దతు(24మంది) కూడగట్టుకుని రెండవ డిప్యూటీ మేయర్ పదవిని చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈనెల 4వతేదీ జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో అనూహ్యంగా కూటమి పార్టీల నేతలు రసవత్తర రాజకీయం నడిపి ఆఖరునిమిషంలో వైసిపి మద్దతుతో కుర్చీ కైవశం చేసుకున్నారు. తొలిరోజే కూటమికి మద్దతుగా నిలిచిన 24మంది వైసిపి కార్పొరేటర్లకు సముచిత గౌరవం ఇస్తామని, కౌన్సిల్‌లో వారి పదవులకు ఎలాంటి ఢోకా ఉండదని బాకా ఊదారు. అయితే గత 12 రోజులుగా తమను పట్టించుకోవడం లేదని, డిప్యూటీ మేయర్ అయిన ఆర్‌సి మునికృష్ణ కూడా తమ సంగతి తేల్చడంలేదనే అంతర్మథనం ఆ 24మంది కార్పొరేటర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వైసిపిలో గెలిచిన ముద్రనారాయణ డిప్యూటీమేయర్‌గా కొనసాగుతున్నా ఆయన స్థానంలో కూటమికి మద్దతుగా నిలబడిన మరో కార్పొరేటర్‌ను కూర్చోబెడతామని ఇచ్చిన హామీ కూడా నెరవేర్చడం లేదని అసంతృప్తితో ఉన్నారు. మరీ మేయర్ కుర్చీని కూడా కూటమినేతలు కైవశం చేసుకుని అదే బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఇస్తామని ఇచ్చిన భరోసా కూడా ఏమైందనే వ్యతిరేక ప్రశ్నలు ఇప్పుడే వ్యక్తమవుతున్నాయి. తిరుపతిలో కూటమిలో భాగమైన జనసేనపార్టీ ఎమ్మెల్యే కొనసాగుతుండటం, టిడిపి నేతలు నామ్‌కే వాస్తగా ఆయనతో కలసి తిరగడం తప్ప ఏ విషయంలోనూ పట్టులేకపోతోందనేది వినిపిస్తున్న విమర్శలు. టిడిపి నేతలు చెప్పే విషయాలకు ఎమ్మెల్యే నుండి తగిన సహకారం, మద్దతు రాకపోతోందనేది ఆ పార్టీలో గుప్పుమంటోంది. ఈ దశలో 2021 కౌన్సిల్ ఎన్నికల్లో వైసిపిలో గెలిచిన 48మందిలో 24మంది కార్పొరేటర్లు గత ఆరునెలలుగా కూటమితో కలసిపోయి తిరుగుతున్నారు. వారిలో కీలకంగా ముద్రనారాయణ, నరసింహాచారి, పొన్నాలచంద్ర, ఎస్‌కె బాబు, పరదేశినరేంద్ర, కుడితి సుబ్రమణ్యం, దొడ్డారెడ్డి ప్రవళిక, దొడ్డారెడ్డి ప్రతాప్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి ,రాధ, దూదికుమారి, తిరుత్తణి శైలజ, అన్నా అనితయాదవ్, అన్నా సంధ్య యాదవ్ వంటి కీలక కార్పొరేటర్లు కూటమిపంచన చేరారు. అయితే వీరంతా ఇంకా ఏ పార్టీలో చేరారనేది కూడా తెలియడంలేదు. తిరుపతి జనానికి అంతుపట్టడంలేదు. అయితే ఈనెల 4వతేదీ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వైసిపి నిబంధనలు ఉల్లంఘించారని కార్పొరేటర్లు ప్రవళికరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తిరుత్తణి శైలజ, దూదికుమారి, రాధతో బాటు వారి కుటుంబ సభ్యులను కూడా పార్టీనుండి బహిష్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పుడు వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మిగిలిన వారిని వైసిపి పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తే పరిస్థితి ఏంటనేది అయోమయంలో ఉన్నారు. ఇప్పటికీ తమను అసలు కూటమి పార్టీల నేతలు కంటితుడుపుగా పట్టించుకోకపోగా ఇక కౌన్సిల్‌లో తమ పదవులు సంగతేంటనేది ఆందోళనే. ఈ నేపథ్యంలో సోమవారం తిరుపతికి వస్తున్న సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలోనే తమ రాజకీయ భవిష్యత్తు ఏంటనేది తేల్చుకోవాలని పలువురు వైసిపి కార్పొరేటర్లు టిడిపి నేతలను కలసి గట్టిగా వివరించినట్లు తెలుస్తోంది. మరీ చంద్రబాబు తీసుకునే నిర్ణయంపైనే 24మంది కార్పొరేటర్ల భవితవ్యం ఆధారపడిఉంది. అదేగాక తిరుపతిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే అధికారంలో ఉండటంతో టిడిపిలో చేరితే పరిస్థితి ఏంటనేది కూడా ఇప్పుడు రాజకీయంగా కలవరపెడుతోంది.

# ద్విచక్రవాహనాలు డీ..ఇద్దరు దుర్మరణం



ప్రమాదంలో మృతి చెందిన హిమాచల్‌ప్రదేశ్ వాసి, ప్రమాదంలో మృతి చెందిన ప్రదీప్ (ఫైల్‌ఫోటో)

గంగవరం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :

రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం మండలంలో చోటు చేసుకుంది. గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు.. వివరాలిలా.. పెద్దపంజాణి మండలం శివాడి గ్రామానికి చెందిన శివప్ప కుమారుడు ప్రదీప్(30) తమ గ్రామంలోనే పశుధాణా దుకాణం నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం తన ద్విచక్రవాహనంలో మండలంలోని నాలుగు రోడ్ల నుండి తమ గ్రామానికి వస్తుండగా సరమట్లపల్లె వద్దకు రాగానే నాలుగు రోడ్ల సమీపంలోని ఓ ప్రైవేటు పరిశ్రమలో పని చేస్తున్న హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఉమేష్ గురుంగ్(30)అతని బావ మరిది అరుణ్‌గురుంగ్(28)తో కలసి పుంగనూరు వైపు నుండి నాలుగు రోడ్ల వైపు వేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న ప్రదీప్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రదీప్, ఉమేష్ గురుంగ్‌లు అక్కడికక్కడే దుర్మరణం చెందగా అరుణ్ గురుంగ్ తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న సిఐ ప్రసాద్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి తీవ్రంగా గాయపడ్డ అరుణ్‌గురుంగ్‌ను 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కోలార్ జాలప్ప ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి సిఐ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ప్రదీప్‌కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఎల్లప్పుడూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# శాఖల మధ్య సమన్వయం:శివరాత్రి ఉత్సవాలు విజయానికి కృషి

### ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించాలి : సమీక్షా సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

వివిధ శాఖల మధ్యసమన్వయంతోనే ఏ ఉత్సవం అయినా విజయవంతం అవుతుందని రాష్ట్రం హోం శాఖ మంత్రి వంగల పూడి అనిత అన్నారు. ఆదివారం ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి పోలీసు శాఖ, మున్సిపల్, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, ఆర్‌టిసి, అగ్నిమాపక శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం తరువాత మంత్రి వంగల పూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలోని శివాలయాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారని వారికి సదుపాయాలు కల్పించటం సుదర్శనం కల్పించటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎవరి బాధ్యతలు వారు నిర్వహిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇప్పటి వరకు ఐదేళ్ళ పాటు స్వీకరించి డేటా ప్రకారం అత్యధికంగా 73వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు వివరించారు. ఈ మేరకు ఈ ఏడాది కనీసం రెట్టింపు వస్తారనే భావించి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**పాసులు ఒకే సారి అనుమతి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రి పర్వదినాన కొందరు విఐపిలకు పాసులు జారి చేస్తారని అయితే ఆ పాసులు ఒకే ఒక సారి అనుమతిస్తామని ఆలయం లోపలకు వెళ్ళిన తరువాత దానిని చించివేస్తారని మంత్రి వివరించారు. పోలీసులు, దేవస్థానం సంయుక్తంగా 3 డ్రోన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 300 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు. ప్రజలకు భగవంతుని ఆశీర్వచనాలు అందించటానికి తాము కృషి చేస్తున్నామని అయితే ప్రజల ఆశీర్వచనాలు మాకు కావాలని మంత్రి కోరారు.

**అభివృద్ధి చేస్తున్నాం: ఆశీర్వదించండి:**

శ్రీకాళహస్తి అభివృద్ధికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటానికి కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 25 సాయంత్రం 4.30గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వస్తున్నారని స్కిట్ నుంచి కొత్త రోడ్డును నిర్మిస్తున్నట్లు వివరించారు. ఈ నెల 27 ప్రతి ఒక్కరికి ఉచిత దర్శనం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికా రులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి అనిత, శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ఇఓ టి.బాపిరెడ్డి, ఎఎస్‌పి రవిమనోహరాచారి, డివై యస్‌పి నరసింహామూర్తి, సిఐలు గోపి, వెంకటేశ్వర్లు, తిమ్మయ్య, ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి రూ.2 లక్షలు విరాళం

కాణిపాకం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఇద్దరు భక్తులు రెండు లక్షలు రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు ఆలయ అభివృద్ధికి సత్యసాయి జిల్లా పుట్టపర్తికి చెందిన సునందదేవి అనే భక్తురాలు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమొతాన్ని దాత కుటుంబ సభ్యులతో కలసి ఆలయ సూపరెండెంట్ కోదండపాణికి అందజేశారు. అలాగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి తమిళనాడు రాష్ట్ర తిరువళ్ళూరుకు చెందిన శారదాబాయ్ అనే భక్తులు 1,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు ఈమొతాన్ని ఆలయ సూపరెండెంట్ కోదండపాణికి అందజేశారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవిలతో పాటు దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో ఏడు పాడి ఆవులు చోరీ

***తవణంపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*** మండలంలోని వేర్వేరు గ్రామాల్లో ఏడు పాడి ఆవులను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. తమ ఇళ్ళ వద్ద కట్టి వుంచిన పాడిఆవులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన విషయాన్ని బాధితులు ఆదివారం ఉదయం గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మండలంలోని మిట్టపల్లెకు చెందిన మణి, దిగువ తడకర పంచాయతీ ముత్యాల మిట్టకు చెందిన టి.చంటి, తవణంపల్లెకు చెందిన లోకేష్, ప్రకాష్, ఎగువ తవణంపల్లెకు చెందిన వినోద్, నాయుడు, విశ్వనాధరెడ్డిలకు చెందిన పాడి ఆవులు చోరీకి గురయ్యాయి. వీటి విలువ సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు వుంటుందని బాధితులు తెలిపారు. బాధితుడు టి.చందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తవణంపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నాటుసారా.. అక్రమమద్యం కలిగినవారిపై కేసులు నమోదు

***కుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*** మండలంలోని మల్లానూరు, సింగారపురం ప్రాంతాల్లో నాటుసారా, అక్రమ మద్యం కలిగిన వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు కుప్పం అర్బన్ సిఐ శంకరయ్య తెలిపారు. ఓ వ్యక్తి వద్ద అరవై మద్యం బాటిళ్లు, మరో వ్యక్తి వద్ద 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో ఎవరైనా నాటుసారా తయారీ, విక్రయాలు, అక్రమమద్యం, కర్ణాటకమద్యంవిక్రయాలుచేపడితే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

## శాంతిపురంలో తీరిన మంచినీటి సమస్య పరిష్కారం

శాంతిపురం, ఫిబ్రవరి 16ప్రభాతవార్త



మండల కేంద్రమైన శాంతిపురంలో ఎట్టకేలకు మంచినీటి సమస్య పరిష్కారమైంది. స్థానిక గంగమ్మ గుడి వద్ద ఉన్న బోరులో మోటారు పడిపోవడంతో వారం రోజులుగా మండల కేంద్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో ట్యాంకరు ద్వారా నీటిని సరఫరా చేశారు. విషయం తెలుసుకున్న సర్ప ంచ్ ఎవి జయరాం, కార్యదర్శి అశ్వత్ నారాయణలు స్పందించి సుమారు రెండున్నర లక్షల విలువ చేసే కొత్తమోటారు, కేబుల్ తీగలు తెచ్చి అమర్చి నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో మండల కేంద్ర ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత కంటి ఆపరేషన్లకు నలబైమంది ఎంపిక

కుప్పంరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వనివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి అధ్వర్యంలో కుప్పం బాలుర హైస్కూల్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 160మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో నలభై మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి సోమవార ం బెంగళూరులో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారు. కార్యక్రమాల్లో ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు, వైద్యులు శివ, విజయ్, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ గణపతి స్వామికి ప్రత్యేక పూజలు

పూతలపట్టు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బండమీద ఊరు శ్రీ లక్ష్మి గణపతి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాత 50 వేలు ఖర్చు అన్నదానం భక్తులకి సామాన్య భక్తులు సకాల సౌకర్యాలు అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయం కాలేజీ సంస్థ తేజమూర్తి బండమీద ఊరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుప్పం అర్బన్ రెండో ఎస్సైగా రామకృష్ణ బాధ్యతలు

కుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కుప్పం అర్బన్ పోలీస్‌స్టేషన్‌కు రెండో ఎస్సైగా వై. రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈయన చిత్తూరునుంచి కుప్పం అర్బన్ పిఎస్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా పోలీసుశాఖకు తమవంతు సహకరించాలని ఆయన కోరారు.

## తమిళ తంబిలు ఇదేం పని!

– ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న తమిళనాడు వాసులు

– అధికార పార్టీ నాయకుల అండ వుండటంతో మిన్నకుండిపోతున్న రెవెన్యూ అధికారులు



***పాలసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*** సరిహద్దు రాష్ట్రంలో స్థిర నివాసం వుంటున్న కొంతమంది తమిళ తంబిలకు పాలసముద్రం మండలం వనదుర్గాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములపై కన్ను పడింది. అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతలను ప్రసన్నం చేసుకున్న తమిళ తంబిలు వనదుర్గాపురం గ్రామ పరిధిలోని ఓ గుట్టను యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. ఈ విషయం రెవెన్యూ అధికారులకు తెలిసినా తమకేమి పట్టనట్లు వుంటుండటంతో తమిళ తంబిలు జోరుగా ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే పనిలో నిమగ్నం అయ్యారు. పాలసముద్రం మండలంలో వనదుర్గాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలు తమిళనాడు రాష్ట్రానికి సరిహద్దుగా వుండటంతో ఆంధ్ర ప్రాంతానికి చెందిన చదునైన భూములపై తమిళనాడు రాష్ట్రంలో నివాసం వుంటున్న కొంతమంది కాజేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ మేరకు మండలంలోని అధికార తెలుగుదేశం పార్టీ నాయకులకు ఈ విషయం చెప్పి తమకు తమ రాష్ట్రానికి సరిహద్దుగా వున్న వనదుర్గాపురం గ్రామ పరిసరాల్లో ఖాళీగా వున్న భూమిని అప్పగించాలని కోరినట్లు తెలిసింది. ఈ మేరకు నాయకులు తమిళనాడు రాష్ట్ర వాసులకు ఈ భూమి అనుకూలంగా వుండటం ఇక్కడికి ఇతరులు ఎవ్వరు వెళ్ళకపోవడంతో అంగీకరించినట్లు తెలిసింది. అధికార పార్టీ నాయకులు అంగీకరించడంతో వనదుర్గాపురం ప్రాంతంలో ఖాళీగా వున్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకునే పనిలో తమిళనాడు వాసులు నిమగ్నమయ్యారు. వనదుర్గాపురం గ్రామ పరిసరాల్లోని ఓ గుట్టను తమిళనాడు రాష్ట్రానికి చెందిన కొంతమంది వ్యక్తులు గత వారం రోజులుగా చదును చేస్తున్నారు. ఇళ్ళ పట్టాలు ఇవ్వడం కోసం ఈ భూములను చదును చేస్తున్నట్లు తమిళ తంబిలు పేర్కొంటున్నప్పటికీ ఇక్కడ ఇంటి పట్టాలు పంపిణీ చేయడానికి తమిళనాడు రాష్ట్రానికి చెందిన వ్యక్తులు వచ్చి భూములను చదును చేయడం ఏమిటని స్థానికులు అశ్చర్యానికి లోనవుతున్నారు. అలాగే మండల స్థాయి రెవెన్యూ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టకుంటే డివిజనల్, జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వ భూములను కాపాడటానికి పక్కాగా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మార్చి 15న పొన్నియమ్మ ఆలయ మహాకుంభాభిషేకం

– సికె లావణ్యబాబు

***చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*** చిత్తూరు పొన్ని యమ్మన్ ఆలయ మహాకుంభాభిషేకంను మార్చి 15 నుండి 17వ తేదీ వరకు చేపట్టి నిర్వహించనున్నట్లు పొన్నియమ్మన్ గుడి వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్యబాబు తెలిపారు. పొన్నియమ్మన్ గుడి ఆవరణలో ఆదివారం సికె లావణ్యబాబు



విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పొన్నియమ్మన్ గుడి ఆలయ మహా కుంభాభిషేకంను గత ఒకటిన్నర పుష్కర కాలంగా వివిధ కారణాలతో నిర్వహించలేకపోయామన్నారు. ప్రస్తుతం పరిస్థితులు సానుకూలంగా వుండటంతో మార్చి 15వ తేదీ నుండి మూడు రోజుల పాటు పొన్నియమ్మన్ గుడిలో మహా కుంభాభిషేక ఉత్సవాలను వైభవంగా నిర్వహించి పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మహా కుంభాభిషేక వేడుకల్లో భాగంగా మార్చి 2వ తేదీన బాలాలయం కార్యక్రమం వుంటుందన్నారు. అనంతరం పొన్నియమ్మన్ గుడి మహాకుంభాభిషేకంకు మార్చి 15వ తేదీ ఉదయం అంకురార్పణ జరుగుతుందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో సహస్ర మోదక గణపతి హోమం, సుమంగళి పూజ తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా రిత్వికులు, సీనియర్ అర్చకులు ప్రత్యేకంగా వచ్చి స్థానిక అర్చకులతో కలిసి పొన్నియమ్మన్ ఆలయ మహా కుంబాభిషేక వేడుకల్లో పాల్గొని ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలకు భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలన్నారు. అలాగే మూడు రోజుల పాటు ఆలయంలో జరిగే హోమాల్లో పాల్గొనదలచిన దంపతులు తమ వివరాలను ఆలయ మేనేజర్ విజయ్‌కుమార్ లేదా ఆలయ కమిటీ ప్రతినిధులకు తెలియజేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేష్, హేమంత్‌కుమార్, గుణశేఖర్, వేమారెడ్డి, సత్య, సుబ్బు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలు పరిశీలించి పరిష్కరించడానికి ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజలు తమ సమస్యలను తీసుకుకుని ఎస్పీ మణికంఠ చందోలు దృష్టికి తీసుకెళితే వాటిని ఎస్పీ పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారు.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

– నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

– కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించడానికి సోమవారం ఉదయం 10 గంటల నుండి చిత్తూరు కలెక్టరేట్‌లోని నూతన సమావేభవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సమస్యలపై వచ్చిన వారిని వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు.

## పోలవరం రోడ్డు పట్టించుకోనేది ఎవరు

– పట్టించుకోని అధికారులు – ఇబ్బందులు పడుతున్న వాహన **దకులు**

పూతలపట్టు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



పూతలపట్టు మండల కేంద్రం బియ్యం గోడం వద్ద వెటర్నరీ హాస్పిటల్ పూతలపట్టు గ్రామ సచివాలయం చుట్టు పక్కల ఇబ్బందులకు గురవుతున్నారు. పెనుమూరు నుండి పోలవరం మీదుగా పెనుమూరు రోడ్డు మరమ్మతులు నోచుకోవడం చేత వాహన చోద**కులు** అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మతులు చేయాలని పత్రికలో వార్తలు వెలువడినప్పటికీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోలేదని వాపోతున్నారు. పూతలపట్టు నుండి పోలవరం మీదుగా పెనుమూరు వెళ్లే రోడ్డు గతంలో కురిసిన వర్షాలకు కంకర లేచి గుంతల మయమైంది ఈ రోడ్డుపై వాహనాలు తిరగాలంటే మరమ్మత్తులు నోచుకుంటున్నాయి. దీనితో వాహన చోద**కులు** వాహనాలు మరమ్మతులు కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహన చోద**కులు** స్థానికులు కోరుతున్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## శాస్త్రసోక్తంగా గ్రామదేవత గంగమ్మకు ప్రాణప్రతిష్ట

చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలంలోని చారాల పంచాయతీ ఓదులపేటలో గ్రామదేవత గంగమ్మ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. మాజీమంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో టిటిడి శ్రీవాణి పథకం ద్వారా రూ. 10లక్షలతో గ్రామదేవత గంగమ్మకు నూతన ఆలయాన్ని నిర్మించినట్లు మాజీ ఎంపిటీసీ ఐరాల సుబ్రమణ్యం తెలిపాడు. ఈమేరకు అమ్మవారి ఆలయంలో ఉదయాన్నే వేదపండితుడు ఆనందాచార్యులచే గణపతి పూజా, చండీహోమం, నాడీసంధానం వంటి కార్యక్రమాలు జరిగాయి. చుట్టు పక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ప్రాణ ప్రతిష్టకు తరలివచ్చారు. ఆలయం వద్ద అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.

## గడ్డివామి దగ్ధం : రూ. 30వేలు నష్టం

చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



గడ్డివామి దగ్ధమై రూ. 30వేల వరకు ఆస్థినష్టం వాటిల్లిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. పుంగనూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేరకు...మండలంలోని దిగువపల్లి పంచాయతీ మోట్లపల్లి మునిరాజ గడ్డివామి నుంచి ఆదివారం మంటలు రావడంతో గుర్తించిన చుట్టుపక్కల వారు ఆర్పే ప్రయత్నం చేసారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి పూర్తిగా అదుపులోకి తెచ్చారు. విద్యుత్‌లైన్ల షార్ట్‌సర్క్యూట్ మూలంగా అగ్ని ప్రమాదం సంభవించినట్లు ఆయన వివరించారు. ఈ ప్రమాదంలో రూ. 30వేల వరకు ఆస్థినష్టం వాటిళ్ళిందన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణదేవరాయలు జయంతి వేడుకలు



సోమల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త కందూరు బస్టాండ్ కూడలిలో ఆంధ్రభోజుడు శ్రీ కృష్ణదేవ రాయలు జయంతి వేడుకలను ఘనంగా ఆదివారం గ్రామస్తులు నిర్వహించారు. బలిజ కులస్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగువారి కీర్తిని దేశానికి సాటిన మహోన్నత వ్యక్తి శ్రీ కృష్ణ దేవరాయలు అని డాక్టర్ హరినారాయణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండారు రఘు, నగేష్, కోనా శేఖర్, చిన్నోడు, విజయ్, డిజిల్ శంకర, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు కీర్తి పతాక శ్రీకృష్ణదేవరాయలు

***పుంగనూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త*** అజేయ భారత దేశ కీర్తి పతాకంలో తెలుగు ఖ్యాతి నింపిన చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయలని బలిజ సేవా సంఘం నాయకులు ప్రస్తుతించారు. శ్రీకృష్ణదేవరాయల వారి 555 జయంతి సందర్భంగా పట్టణంలోనే శ్రీ కృష్ణదేవరాయల వారి కూడలిలో ఆదివారం ఉత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ సాహితీ సుమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల వారు సనాతన ధర్మానికి జీవం పోసారని, వేల ఆలయాల నిర్మాణం, వేల ఏళ్ల మనుగడ సాగించేలా ధర్మ పరిరక్షణ కోసం చేసిన త్యాగం ప్రపంచ చరిత్రలోనే అద్భుతం అన్నారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణదేవరాయల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అన్నదానం నిర్వహించారు.

## విజయలక్ష్మిని వరించిన జాతీయస్థాయి అవార్డు

చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



మండలంలోని పందిళ్ళ పల్లి పంచాయతీ బాలస ముద్రంకు చెందిన విజయలక్ష్మిని జాతీయస్థాయి అవార్డు వరించింది. విశ్వగురు ప్రపంచ రికార్డ్స్ స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ వారు అవార్డును ప్రధానం చేసారు. ఆదివారం హైదరాబాదులో విశ్రాంత ఐఎఎస్ అధికారి లక్ష్మీకాంతంచే విజయలక్ష్మి అవార్డునందుకొన్నారు. సిరి ధాన్యాలతో తయారు చేసే " ఓజా అమృత్ " కంపెనీకి విజయలక్ష్మి ఎండిగా పనిచేస్తున్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఓజా అమృత్‌ను అందిస్తున్నందునే ఆమెను అవార్డు వరించినట్లు నిర్వాహకులు తెలిపారు. మనం తీసుకొనే ఆహారంలో సమతుల్యత లోపం వల్ల వయస్సుతో తేడా లేకుండా అనేక రకాలైన రోగాలతో బాధ పడుతున్న విషయాన్ని విజయలక్ష్మి గుర్తించారు. తాత, ముత్తాతలు అనుసరించిన చిరుధాన్యాలను సేకరించి ముఖ్యంగా చిన్న పిల్లలు, మహిళలకు అవసరమయ్యే రీతిలో ఓజా అమృత్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. వీటిలో బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ఉపయోగపడే క్యాల్షియం, మెగ్నీషియం, జింక్, ఐరెన్ వంటి మరెన్నో పోషక విలువలు కల్గివుంటాయని అవార్డు గ్రహీత విజయలక్ష్మి తెలిపారు. ఓజా అమృత్ వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం, రోగ నిరోధక శక్తిని పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలు, డ్రైఫ్రూట్స్, తాటిబెల్లం ఒకే మిశ్రమం కల్గిన ఓజా అమృత్ అని అన్నారు. అవార్డును ప్రదానం చేసిన విశ్వగురు వివేకానంద ఫౌండేషన్, సహకరించిన కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పంలో అర్బన్ సిఐ శంకరయ్యచే కార్డెన్ సెర్చ్

***కుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త***



కుప్పం మున్సిపల్ పరిధి ఫిషర్‌కాలనీ, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాల్లో కుప్పం అర్బన్ సిఐ శంకరయ్య నేతృత్వంలో కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా సరైన వివరాలు లేని తొమ్మిది టువీలర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు, కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు తగు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు కె.బాబు, వై.రామకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ చక్రపాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

శ్రీకాళహస్తి, జనవరి 16 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రత్యేక యానాది కార్పొరేషన్ కావాలని యానాదులకు మౌళిక సదుపాయాలను కల్పించాలని అలాగే యానాదులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి గిరిజన మంత్రి సంధ్యారాణి, రాష్ట్ర టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షులు యం.దారునాయక్, మరియు తిరుపతి పార్లమెంటు ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్యలు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాష్ట్రంలో గిరిజనుల అత్యధిక జనాభా కలిగినటువంటి యానాదులకు ప్రత్యేక రాష్ట్ర యానాది కార్పొరేషన్ కావాలని యానాదులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయనకు వినతిపత్రం కోరారు. దీనిపై సిఎం సానుకూలంగా స్పందిస్తూ క్యాబినెట్‌లో అధికారులతో చర్చించి త్వరగా నిర్ణయం తీసుకుంటామని యానాదులకు ఇచ్చిన హామీలన్నీ యానాదులకు నెరవేరుస్తున్నారని అలాగే ఆర్థికంగా అందరినీ బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ ట్రైకార్ ఛైర్మన్ బి.శ్రీనివాసులు మరియు రాష్ట్ర కార్యదర్శి మొగలి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రప్పను సత్కరించిన టెన్నిస్ అకాడమీ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త




శ్రీకాళహస్తి టెన్నిస్ ప్లేయర్స్ అకాడమీ మరియు విక్రమ్ టెన్నిస్ అకాడమీ నిర్వహించిన సీనియర్ నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప విచ్చేశారు. ఆయనకు విక్రమ్ టెన్నిస్ అకాడమీ సభ్యులు సాదరంగా స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ టెన్నిస్ ప్లేయర్స్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈకి సత్కారం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ సురేంద్రనాయుడు దంపతులను ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జునాయుడును శ్రీకాళహస్తీశ్వరుని దుశ్శాలువతో సత్కరించారు. సురేంద్రనాయురడు దంపతులకు స్వామిఅమ్మవార్ల చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరస్వామి అమ్మవారి బ్రహ్మోత్సవాలుకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎస్ఈని ఎంజిఎం గ్రూప్ ఛైర్మన్ గుడ్లూరు మల్లికార్జుననాయుడు కోరారు. కార్యక్రమంలో ఎఈ చెంచుకృష్ణయ్య మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక

.తొట్టంబేడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో నేడు ప్రజా సమస్యల పరిష్కారవేదికను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మధుసూధనరావు తెలిపారు. ఉదయం 9.45గంటలకు మండల కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యల వేదికలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎక్సైజ్ స్టేషన్, ఎంఈవో, వ్యవసాయశాఖ అధికారి, తొట్టంబేడు, కాసరం వైద్యాదికారులు, ఐసిడిఎస్ సిడిపిఓ, ఉద్యానవనశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, అటవీశాఖ, ఏపిఎస్ఆర్టీసి, సిఐ, ఎస్ఐలు, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ ఎఈ, విద్యుత్ ఎఈ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఈ, ఇరిగేషన్ ఎఈ, ఏపిఓ, ఎన్ఆర్ఈ జిఎస్, వెలుగు ఎపిఎం, ప్రత్యేకాధికారి తదితర అధికారులు తప్పక హజరు కావాలని కోరారు.

## ఎస్వీ జంతు ప్రదర్శన శాలలో శిక్షణ కార్యక్రమం

తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాలలో ఆదివారం మెద్రాస్ క్రోకడైల్ బ్యాంక్ ట్రస్ట్, సంఘ మిత్ర ఆనిమల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రెండు రోజులు స్నేక్ రెస్క్యూ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 8 జిల్లాల నుండి దాదాపు 50 మంది పాల్గొన్నారు. జ్ఞానేశ్వర్, ప్రాజెక్టు లెడ్, మెద్రాస్ క్రోకడైల్ బ్యాంకు, వాడు పాములను ఎలా రెస్క్యూ చేయాలి వాటి మెలుకువలు గూర్చి మన ప్రదేశాలలో ఎన్ని అవి మనుషులున్న ప్రదేశాలలోకి వస్తే ఏమి చేయాలి, ఎవరికి సమాచారం ఇవ్వాలి, ఎలా రెస్క్యూ చేయాలి, రెస్క్యూ చేసిన తర్వాత ఎక్కడ విడిచి పెట్టాలని అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్స్ అందజేయడంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో సి. సెల్వెం, సిహెచ్ నాగభూషణం, జగదీష్ చంద్ర ప్రసాద్, జ్ఞానేశ్వర్, మొహమ్మద్ ఇద్రిస్, జూపార్క్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం భరోసా

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



నిరుపేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎంతో జాగ్రత్తలు తీసుకుంటుందని వారి ఆరోగ్యానికి భరోసాగా ఉన్నారని బొజ్జల బృందమ్మ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆమె పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయంగా చెక్కులను అందించారు. ఈ నిదులు సుమారు రూ.పదిలక్షల చెక్కులను అందించారు. ఈ నిధులను కె.చెంచు హర్షిణికి రూ.33,319ల మునునూరు విజయకుమార్ రూ.2లక్షలు సాయికుమార్‌కు రూ.2,56,116లు ఘట్టమనేని కుమార్‌నాయుడుకు రూ.58,471లు జగధాబి నాగరాజు రూ.36,976లు, కె.మురళికి రూ.1,63,395లు, షేక్ అబ్దుల్ హఫీజ్‌కు రూ.55,250లు, టి.రామచంద్రయ్యకు రూ.2,53,109లు అందించారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో రంగినేని చెంచయ్యనాయుడు,మిన్నల్‌రవి,జీలాని,సుమతమ్మ,రావిళ్ళమునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గోవు పొరంబోకును బెటాలియన్‌కు అప్పగించారు

ఎంఎల్ఏకు మొర

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం మంగళపురి పంచాయతీలోని ముద్దమూడి గ్రామానికి సంబంధించిన గో పోరంబోకు భూమికి గత పాలకులు,ప్రభుత్వం బెటాలియన్‌కు అప్పగించి నోరులేని జీవాలకు అన్యాయం చేసారని గ్రామస్థులు శ్మశానానికి వెళ్ళటానికి ఇబ్బంది కల్పించారని పరిశీలించి న్యాయం చేయాలని గ్రామస్థులు ఆదివారం శాసనసభ్యుడు బొజ్జల వెకటంసుధీర్‌రెడ్డికి మొరబెట్టుకున్నారు. వినతి పత్రాన్ని అందించారు. గ్రామస్థులు ఎంఎల్ఏకుఈ గ్రామంలో 200 కుటుంబాలున్నాయని,పాడిపరిశ్రమ, వ్యవసాయం అభివృద్ది చెందిందన్నారు. మేకలు గొర్రెలు సుమారు వెయ్యికి పైగా ఉన్నాయని తెలిపారు. పశువులకు ఆహారాన్ని అందించుటకు అవకాశం లేదు. ఈ భూముల్లోంచే శ్మశానానికి వెళ్ళాల్సి ఉందని వివరించారు.పొలాలలకు వెళ్ళటానికి బండిబాట ఉంది.అయితే అవరోధంగా రెండు చెరువు కలుజులు నీరు పారుతుంది. సుమారుగా 120 సంవత్సరాల నుంచి ఈ మేత పోరంబోకు బండిబాటలున్నాయి.ఈ స్థలంలో 2023లో పాలకులు, అధికారులు బాటాలియన్‌కు పట్టా ఇచ్చినట్లు చెబుతున్నారని వివరించారు.పరిశీలించి 5 ఎకరాల స్థలాన్ని కాపాడి గ్రామానికి మేలు చేయాలని కోరారు.

## ప్లాస్టిక్ సర్జరీతో మెరుగైన సేవలు

డాక్టర్ కె.మురళీకృష్ణ

పుత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :




పుట్టుకతో వచ్చే కొన్ని అవయవాల సమస్యలు, ప్రమా దాల ద్వారా వచ్చే ఆరోగ్య సమస్య లకు జనరల్, ప్లాస్టిక్ సర్జరీ ద్వారా మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం వుందని ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ వైద్య నిపుణుడు డాక్టర్ కె.మురళీకృష్ణ అన్నారు. పుత్తూరు రూరల్ మండలం కెబిఆర్ పురం గ్రామంలో ఆదివారం తిరుపతికి చెందిన ఐకాన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో దంత వైద్యురాలు డాక్టర్ దేవితో కలిసి పలువురికి చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ, జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ వంటి విషయాలపై అవగాహన తక్కువగా వుందని తెలిపారు. వీటిపైన అవగాహన కల్పించడం కోసమే తాము ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, త్వరలోనే మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించే వ్యాధులకు కూడా ఆపరేషన్లు చేసి నయం చేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్, పుత్తూరు మాజీ ఎంపిపి గంజి మాధవయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కెబిఆర్ పురం గ్రామ పెద్దలు, తిరుమలకుప్పం, రామసముద్రం, కృష్ణసముద్రం పంచాయతీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు.

## ఆర్యా...సమస్యలను పరిష్కరించరూ...!

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



నెల్లూరు పర్యటనలో భాగంగా ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఎస్వీయూ వీసీ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు కలిశారు. వర్సిటీలోని పలు సమస్యలపై వారు మంత్రికి వివరించారు. దీంతో పాటు ఉద్యోగుల వేతనాల విడుదలపై చర్చించినట్లు సమాచారం. అధికారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించిన ఆయన త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చినట్లు తెలుస్తోంది.

## పరిమి లక్ష్మికి డాక్టరేట్ ప్రదానం

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగపు పరిశోధక విద్యార్థిని పరిమి లక్ష్మికు డాక్టరేట్ అందజేశారు.న్యాయ శాస్త్ర విభాగపు ఆచార్యులు ప్రొఫెసర్ డా ఎన్.బి.చంద్రకళ పర్యవేక్షణలో " నేచర్ అండ్ స్కోప్ ఆఫ్ ట్రెడిషనల్ నాలెడ్జ్ పేటెంటింగ్ ఇన్ ఇండియా విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ ఏన్ అనాలసిస్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని పరిమి లక్ష్మి సమర్పించారు.అందుకు ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ (మా) నూతన కార్యవర్గం

-శాశ్వత గౌరవ అధ్యక్షుడిగా డా.పాకనాటి హరికృష్ణ

తిరుపతి విద్య ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



అంతర్జాతీయ,భారత ఒలంపిక్ అసోసియేషన్ గుర్తింపు గల భారత మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ యొక్క ఉమ్మడి చిత్తూరు జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ (మా) నూతన కార్యవర్గాన్ని తిరుపతి లోని యూత్ హాస్టల్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. శాశ్వత గౌరవ అధ్యక్షుడిగా డా.పాకనాటి హరికృష్ణ,నూతన అధ్యక్షురాలిగా ఎల్.సుశీలమ్మ,కార్యదర్శిగా అవుకు రమణ,కోశాధికారిగా ఎం దీపిక లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్టు తాజా మాజీ అధ్యక్షుడు,టిటిడి డిఈ జి.నారాయణప్ప ప్రకటించారు. ఈ సందర్భంగా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ గురించి గౌరవ అధ్యక్షుడు డా. హరికృష్ణ మాట్లాడుతూ సమాజంలో మానసిక రుగ్మతలకూ దూరంగా కావాలంటే ప్రతి ఒక్కరు శారీరక శ్రమకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందులో భాగంగా ఈ అథ్లెటిక్ అసోసియేషన్‌లో 35 వయసు నుంచి 100 సంవత్సరాల వయసు గల ఎవరికైనా మొదట తాత్కాలిక సభ్యత్వంతో అసోసియేషన్ నిర్వహించి క్రీడలలో పాల్గొనవచ్చని తెలిపారు.

## శ్రీకాళహస్తికి ట్రాఫిక్ పోలీసుస్టేషన్: మంత్రి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమీక్ష, ఏర్పాట్లు పరిశీలన, అధికారులతో సమీక్ష, జరిపిన మంతి వంగల పూడి అనిత మీడియా అడిగిన పలు ప్రశ్నలకుసమాధానం చెబుతూ శ్రీకాళహస్తిలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు ట్రాపిక్ పోలీసుస్టేషన్‌ను మంజూరు చేస్తామని వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ప్రతి రోజూ ప్రజలు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా ఆమె స్పందిస్తూ ఇక్కడ ట్రాపిక్ కంట్రోల్‌కు సిబ్బంది తక్కువగా ఉన్నారని త్వరలోనే తప్పకుండా ట్రాపిక్ పోలీసు స్టేషన్‌ను మంజూరుకు ఆదేశిస్తామని మంత్రి అనిత అన్నారు. ట్రాఫిక్‌పోలీసు స్టేషన్‌కు సంబంధించి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వినతి పత్రం అందించారు.

## వినాయకుని ఆశీస్సులతో అంతా మంచి జరగాలి

తిరుపతి(రవాణ),ఫిబ్రవరి 16ప్రభాతవార్త:



విఘ్నాలకు అధిపతి గణనాధుని ఆశీస్సులతో అంతా మంచి జరగాలని, ప్రజలంతా సంతోషంగా ఉండాలని వరసిద్ధివినాయక మహోత్సవ కమిటీ తెలిపింది. సంకటహర చతుర్థశి సందర్భంగా ఆదివారం సాయంత్రం వినాయకసాగర్‌లోని సంకల్ప వరసిద్ధివినాయకునికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం స్వామిని విశేషంగా అలంకరించారు. కర్పూర హారతులిచ్చి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి దర్శనం చేయించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితుడు సురేష్‌స్వామి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొండే చెంగారెడ్డి, సభ్యులు గుండాల గోపీనాధరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, రాజశేఖరరెడ్డి, డిపి ఆనంద్, మురళి, వాసు.మునిరెడ్డి, విజయలక్ష్మి, శాంతివాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 8మంది జూదరులు అరెస్టు

తిరుపతి కార్పొరేషన్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త:

అలిపిరి పోలీసుస్టేషన్ పరిధిలో సత్యనారాయణపురంలో ఖాళీస్థలంలో జూదమాడుతున్న 8మందిని పట్టుకున్నట్లు అలిపిరి ఎస్ఐ లోకేశ్ తెలిపారు. సాయంత్రం జూదమాడుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులతో కలసి దాడిచేయగా, 8మందిని పట్టుకుని, వారినుండి 18,445రూపాయలు నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిని సోమవారం కోర్టులో హాజపరుపరచనున్నారు.

## ఎమరాల్డ్స్‌లో ఘనంగా ఈక్వెస్ట్ వేడుకలు.

– అచీవర్ ఆఫ్ ది ఇయర్‌గా పూజశ్రీ

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త




స్థానిక ఎల్ఐసి రోడ్లో అన్న ఎమరాల్డ్స్ డిగ్రీ కాలేజీలో ఈక్వెస్ట్ 25 ఘనంగా నిర్వహించారు. ప్రథమ,ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఈక్వెస్ట్ 25 పేరిట వినూత్న కార్యక్రమం నిర్వహించారు.ఇందులో బిజినెస్ క్విజ్,యాడ్ గేమ్, బిజినెస్ ప్రపోజల్,స్పార్క్, స్టాక్ బజ్ విభాగాలలో పోటీలు నిర్వహించగా విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు.కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తరగతి గదులలో సృజనాత్మకతను అందిపుచ్చుకుని ఇటువంటి కార్యక్రమాలలో రానిస్తూ, ఉన్నతంగా స్థిరపడాలన్నారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో కాలేజీ ఉపసంచాలకులు ఎం. మునిరత్నం విజేతల వివరాలు ప్రకటించారు. ఇందులో యాడ్ గేమ్‌లో ప్రథమ స్థానంలో బి.వెంకటసాయి,ఎం.విజయ్, ఎస్.గుహన్,రెండవ స్థానంలో యష్వంత్,శరవణ,జశ్వంత్, మోహన్ ద్వితీయ సంవత్సరం బి.బి.ఎ.స్టాక్ గేమ్ లో ప్రథమ స్థానంలో కె. హర్షిత,కె.యన్.వి. చిన్మయిశ్రీజ,రెండవ స్థానంలో కె.జయదుర్గ ప్రసాద్,ఎస్. శరవణగుహన్ తృతీయ సంవత్సరం బి.బి.ఎ. స్పార్క్ లో ప్రథమ స్థానంలో సన ఫాతిమ మొదటి సంవత్సరం బి.బి.ఎ.రెండవ స్థానంలో సాయి కీర్తణ ద్వితీయ సంవత్సరం బి.బి.ఎ. బిజినెస్ ప్రపోజల్ లో ఎం.శ్రీకాంత్, ఎస్.దీపిక చౌదరి ద్వితీయ సంవత్సరం బి.బి.ఎ. రెండవ స్థానంలో కె.ఝాన్సీప్రియ,జి. పూజశ్రీ ద్వితీయ సంవత్సరం బి.బి. ఏ., క్విజ్ లో ప్రథమ స్థానంలో జి. జశ్వంత్, జి. నవనీత్ మొదటి సంవత్సరం బి.బి.ఏ.,రెండవ స్థానంలో కె.జయదుర్గ ప్రసాద్, కె.వి. తేజ సాయి, తృతీయ సంవత్సరం బి.బి.ఏ.,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాఫర్ వల్లి,భాను కిరణ్,భాగ్యలక్ష్మి,వినీల, వసుందర,డా రవి తదితరులు పాల్గొన్నారు.

## 108 ఆడబిడ్డ జననం

విజయపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



మండలంలోని క్షూరికాపురం వద్ద 108లో గర్భిణీ రేవతి ఆదివారం మధ్యాహ్నం ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. మండలంలోని కళియంబాకం దళితవాడకు చెందిన అన్నామలై భార్య రేవతికి పురిటినొప్పులు రావడంతో 108కు ఫోన్ చేశారు. గర్భిణీని 108లో తరలిస్తుండగా క్షూరికాపురం వద్ద ప్రసవించడంతో ఆడ బిడ్డ జన్మనిచ్చిందని ఈఎంటీ గ్రాస్, పైలెట్ నరసింహులు తెలిపారు.

## మహా శివరాత్రి దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

సురుటుపల్లి ఆలయ కార్యనిర్వహణ అధికారి లత

నాగలాపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి వేడుకల్లో స్వామివారి దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తామని ఆలయ కార్య నిర్వహణ అధికారి లత స్పష్టం చేశారు. ఆదివారం సురుటుపల్లి ఆలయ ఈవో కార్యాలయంలో మహా శివరాత్రి ఏర్పాట్లు, దర్శనాలు, తీసుకున్న చర్యలపై ఆమె మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయంలో ఫిబ్రవరి 18వ తేదీ నుంచి 28 వరకు మహా శివరాత్రి ఉత్సవాలు జరుగుతుందన్నారు. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సామాన్య భక్తులు సులువుగా దర్శించుకోవడానికి సర్వదర్శనానికి సంబంధించి రెండు అదనపు క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు 50 రూపాయలు, వంద రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఉంటుందన్నారు. ఆలయ విద్యుత్ దీపాలంకరణ కోసంఐదు లక్షలు, పుష్పాలంకరణ కోసం 9 లక్షల 61 వేలు ఖర్చు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. దేవాలయం మంగళ వాయిద్య సిబ్బందితో పాటు అదనంగా ఏడు మంది వాయిదా కళాకారులను రప్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. పోలీసులతో పాటు శ్రీసిటీ సెక్యూరిటీ 40 మంది, స్వచ్ఛంద వలంటీర్లు మరో 30 మందిని నియమించామన్నారు. 26న ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుందన్నారు. ఈ మహోత్సవాల విజయవంతానికి అందరూ సహకరించాలని ఆలయ ఈవో లత కోరారు. ముఖ్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించి 11 రోజుల పాటు కొనసాగనున్న శివరాత్రి వేడుకలను జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ధన్వంతరి మహాలక్ష్మిహోమంతో అంతా శుభప్రదం

తిరుపతి(రవాణ),ఫిబ్రవరి 16ప్రభాతవార్త:



ఆధ్యాత్మికనగరం తిరుపతిలో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన శ్రీధన్వంతిమహాలక్ష్మి హోమంతో ప్రజలందరికీ శుభప్రదమని, లోకక్షేమం కలగాలని పండితులు ఆకాంక్షించారు. ఈ హోమంతో అందరికీ సంతోషం కలుగుతుందని పరిహార సేవఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చక్రవర్తి తెలిపారు. ఇందిరామైదానంలో ఆదివారం టిటిడి సహకారంతో జరిగిన ధన్వంతరి,మహాలక్ష్మి హోమంతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ దశమవార్షికోత్సవం సందర్భంగా ఈ హోమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ హోమ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ హోమంలో తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి, టిడిపి రాష్ట్రకార్యదర్శి మబ్బుదేవనారాయణరెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, వైష్ణవి ఆస్పత్రి అధినేత డాక్టర్ మునిశేఖర్‌యాదవ్, వారాహి పీఠం నిర్వాహకుడు స్వామిరుద్రస్వామి, మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు కెవెల్ వర్మ,భక్తులు ,తిరుపతి వాసులు పాల్గొన్నారు.

## నడివీధిలో ఆక్రమణలు: రాకపోకలకు అంతరాయం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని పలు రద్దీ వీధుల్లో ఆక్రమణలతో రాకపోకలకు అంతరాయం కల్గుతుంది.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి అర్బన్ పోలీసు స్టేషన్‌కు కూత వేటు దూరంలో వెలసిన పాత బలరాం థియేటర్ వీధిలో రోజు రోజుకు కూరగా యలు, ఫర్నీచర్, టోకు వ్యాపార సంస్థలు పెరుగుతున్నాయి. పక్కనే కూరగాయల మార్కెట్ ఉంది. అంతేకాక ఇక్కడ పార్కింగ్ లు ఉన్నాయి. అయితే ఈ మార్గంలో దుకాణ దారులు రోడ్డు కడ్డంగా తమ వస్తువులను ప్రచార నిమిత్తం వీధుల్లో ఆక్రమించు కుంటు న్నారు.దాంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది.ఈ సమస్యను గతంలో పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదులు అందాయి. ఈ వీధిలో ముందు ఉన్న కాలువపై ఉన్న బంకులను తొలగించారు. కానీ వీధి పొడవునా ఉన్న రోడ్డుపై విస్తరించిన దుకాణాల గురించి పట్టించుకోలేదు. ఇప్పటికైనా పోలీసులు స్పందించాల్సి ఉంది.

# తిరుపతి డివిజన్

## ఇఓ బాపిరెడ్డిని సత్కరించిన లోకేష్

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయం కార్యనిర్వహణా ధికారి టి.బాపిరెడ్డిని ఆదివారం విమానాశ్రయంలో మంత్రి లోకేష్ సత్కరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వచ్చాయని అభివృద్ధికి ఆయన తమతోపాటు పరుగులు తీస్తున్నారని శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి లోకేష్‌కు వివరించారు. అంతేకాక ఆలయ పరిసరాల రూపు రేఖలు మార్చటంలో ఆయన చూపుతున్న సహకారం అనిర్వచనీయం అని లోకేష్‌కు వివరించారు. దాంతో లోకేష్ ఇఓను దుశ్శాలువతో సత్కరించారు.అభివృద్ధికి రాజీ పడవద్దని సూచించారు. ఆలయాలు ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు కావాలని అంతేకాక ఇక్కడ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి గతంలో తాము అధికారంలో ఉన్నపుడు తీర్మానించామని లోకేష్ సూచించారు. అడ్డంకులను తొలగించి ముందుకు సాగాలన్నారు. ఒక సారి వచ్చిన వారు మళ్ళీ మళ్లీ వచ్చే విధంగా తీర్చి దిద్దాలని లోకేష్ ఇఓ బాపిరెడ్డికి సూచించారు.

## నేడు మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం

కేవీబీ పురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

నేడు సోమవారం ఉదయం 10 గంటలకు సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంచే మండలంలోని అన్ని పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలపైన మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రాధారాణి తెలిపారు. సోమవారం ఉదయం మండల స్థాయి అధికారులు తమ తమ పంచాయతీల్లో ప్రాంతాల్లో ఇప్పటి వరకు జరిగినటువంటి అభివృద్ధి పనులపై నివేదికలను వెంట తీసుకుని రావాలని ఆమె తెలిపారు. సమీక్ష సమావేశానికి ప్రతి ఒక్కరు తప్పక అన్ని శాఖల మండల స్థాయి అధికారులు రావాలని కోరారు.

## వైభవంగా సంకష్ట హర చతుర్ధి వ్రతం

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని బెస్త వీధిలో వెలసిన శ్రీ తరుణ గణపతి ఆలయంలో ఆదివారం సాయంత్రం సంకష్ట హర చతుర్థి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సూర్య భగవానుడికి మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం ఆలయంలో గణపతి హోమం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అలాగే తొరూరు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో కూడా ఉదయం అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో స్వామివారికి సంకష్టహర చతుర్థి వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## జీవకోనలో పోలీసులు తనిఖీలు

తిరుపతికార్పొరేషన్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త:



తిరుపతి అలిపిరి పోలీసుస్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులు తరచూ తనిఖీలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో అలిపిరి సిఐ రామ్‌కిశోర్ నేతృత్వంలో ఎస్ఐలు,పోలీసులు జీవకోనరాఘవేంద్రనగర్‌లో కార్డాన సెర్చ్ చేశారు. ఈ తనిఖీల్లో రికార్డు లేని వాహనాలను పట్టుకోగా కొంద రు రికార్డులు చూపి వాహనాలను తీసుకెళ్ళారు. ఎవరైనా కొత్తవ్యక్తులు వచ్చినా, అనుమానాస్పద వ్యక్తులు కదలికలున్నా పోలీసులకు తెలపాలని కోరారు.

## 8మంది జూదరులు అరెస్టు

తిరుపతికార్పొరేషన్,ఫిబ్రవరి 16ప్రభాతవార్త:

అలిపిరి పోలీసుస్టేషన్ పరిధిలో సత్యనారాయణపురంలో ఖాళీస్థలంలో జూదమాడుతున్న 8మందిని పట్టుకున్నట్లు అలిపిరి ఎస్ఐ లోకేశ్ తెలిపారు. సాయంత్రం జూదమాడుతున్నట్లు అందిన సమాచారంతో పోలీసులతో కలసి దాడిచేయగా, 8మందిని పట్టుకుని, వారినుండి 18,445రూపాయలు నగదు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిని సోమవారం కోర్టులో హాజపరుపరచనున్నారు.

## టీచర్లు నిత్యవిద్యార్థులుగా మారాలి

-సైకాలజిస్టు ఎన్‌బి సుధాకర్ రెడ్డి

తిరుపతి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులుగా మారాలని సైకాలజిస్టు ఎన్‌బి సుధాకర్ రెడ్డి సూచించారు. ఆదివారం రేణిగుంటలో జెసిఐ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో మురికివాడల్లో పనిచేసే ఎస్ఐఆర్ఎస్ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. కేవలం ఉన్న పరిజ్ఞానాన్ని పరిమితం కాకుండా ఎప్పటికప్పుడు జ్ఞాన పెంపొందించుకుంటూ ఇతరులకు దానిని అందిచాలని చెప్పారు. వికాసం, సహానుభూతి,భావ వ్యక్తీకరణ,నైపుణ్యం,సహనం, చైతన్యంతో కూడిన వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలన్నారు. బోధన, పరిశోధన, కౌన్సెలింగ్, మార్గదర్శకత్వం చేయడంలో మెలుకువలు పాటించాలని వివరించారు. పిల్లలకు ప్రాథమిక సూత్రాలు నేర్పడం కీలకమన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రత్నశేఖర్, హేమశేఖర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీఎల్‌సీ తిరుపతి చాప్టర్ ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం రాజు నియామకం

తిరుపతి హెల్త్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న టీఎల్‌సీ మాస్టర్ మైండ్స్ చాప్టర్ సంస్థ లక్షలాది మంది రచయితలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తోం దని టీఎల్‌సీ తిరుపతి చాప్టర్ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు స్పష్టం చేశారు. తిరుపతిలో ఆదివారం టీఎల్‌సీ మాస్టర్ మైండ్స్ చాప్టర్ ప్రపంచ కార్యకలాపాల వ్యవస్థాపక అధ్యక్షులు మురళీ సుందరం, కార్యనిర్వాహణాధికారి గుణశేఖర్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా కొత్తగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో తిరుపతి జిల్లా చాప్టర్ ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యంరాజును నియమించారు. సుబ్రమణ్యంరాజు మాట్లాడుతూ ఈ పదవి ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని, మొదట దఫాలో వెయ్యి మంది రచయితలను సంస్థ ద్వారా తయారు చేయడానికి తాను శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అంతకు ముందు మురళీ సుందరం, గుణశేఖర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలకు రచన వ్యాసంగంలో తగిన శిక్షణ ఇవ్వాలనే దృఢసంకల్పంతో సంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. మార్చి 11 నుంచి 14వ తేది వరకు చెన్నైలో రెసిడెన్షియల్ పుస్తక రచన శిక్షణ శిబిరాలు ఉంటాయన్నారు. శిక్షణ శిబిరాల ద్వారా వక్తల శక్తి సామర్థ్యాలను, వారి నైపుణ్యతను పెంచుకోవడంతో పాటు వారు మంచి రచయితలుగా మారవచ్చునని తెలియజేశారు. చెన్నైలో జరిగే ఈ శిక్షణ శిబిరాలకు ఆసక్తి గల వారు 7993003936ఈ సెల్ నెంబరును సంప్రదించవచ్చునన్నారు.

## 24 నుంచి డీడీఈ పరీక్షలు

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఎస్వీయూ డీడీఈ పరీక్షలకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పలు మార్లు షెడ్యూల్ విడుదల చేసి వాయిదా వేసుకుంటూ వచ్చిన దూర విద్య పరీక్షలకు నూతన షెడ్యూల్ను విడుదల చేశారు. ఈనెల 24వ తేదీ నుంచి యూజీ,పీజీ పరీక్షలను ఎస్వీయూ పరిధిలోని సుమారు 43 కేంద్రాలలో నిర్వహించనున్నారు.అలాగే ఎంబీఏ తొలి ఏడాది పరీక్షలు వచ్చేనెల 8వ తేదీ నుంచి నిర్వహించనున్నారు.సుమారు 32 వేల మందికిపైగా హాజరుకానున్న డీడీఈ పరీక్షలు సీసీ కెమెరాల నిఘాలో ఎటువంటి మాల్‌ప్రాక్టీస్కు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా జరపాలని పలుమార్లు విద్యార్థి సంఘాలు వర్సిటీ అధికారులకు విన్నవించారు.

## రాంకుమార్‌రెడ్డిని కలిసిన మిగిలాం వైకాపా నేతలు



బాలాయపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మండలంలోని మిగిలాం గ్రామానికి చెందిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి కలిశారు. వైకాపా నాయ కుడు గురువయ్య నాయుడు కుమారుడు రాజశేఖర్ నలుగు కార్యక్రమానికి రామ్ కుమార్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలం నాయకులు ఆయనను కలిసి సమస్యలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, మాజీ శివశక్తి అధ్యక్షుడు రంగనాథం తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం

గూడూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : గూడూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 21వ తేది శుక్రవారం ఉదయం గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ కాలేజ్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్ మేళాలో 4 ప్రముఖ కంపెనీలు ఇన్‌టెల్ సర్వీస్ ఐటి సొల్యూషన్, వీల్స్ ఇండియా లిమిటెడ్, బ్ల్యూస్టార్ క్లయిమెచ్ లిమిటెడ్, గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ 230 మందికి అవకాశం కల్పిస్తారు. 18-30 వయస్సు మధ్యలో ఉండాలని నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను రేణిగుంట విమానాశ్రయంలో ఆదివారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గంలోని సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన నెల్లూరులోని స్వర్ణభారత్ ట్రస్టులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడి మనవడి రిసెప్షన్‌లో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

### ఐదేళ్లపాటు నరకం అనుభవించిన జనం...

## హమ్మయ్య కోటలో రోడ్డు పనులు ప్రారంభం



కోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: గత ఐదేళ్లగా వైకాపా పాలనలో కోట ప్రజలు రోడ్లు పై ప్రయాణం నరకం అనుభవించారు. కనీసం తట్టడు మట్టి వేద్దామని అనేకోలేదు. లెక్కలేనన్ని సార్లు జనం విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెట్టింది. నాటి పాలకులు, అధికారులు పూర్తిగా శీతకన్నేయడంతో ఆగుంతలు ఐదేళ్లలో పెద్దవిగా మారిపోయాయి. వీటిని తపించ్చే క్రమంలో ఎందరో వాహన దారులు ప్రమాదాల బారిన పడ్డారు. పైగా ప్రయాణానికి ఎక్కువ సమయం వృధా అయ్యేది. ఈ మార్గానికి ప్రత్యామ్నాయంగా లేకపోవడంతో ఐదేళ్ల పాటు జనం నరకం అనుభవించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫిబ్రవరి నెలాఖారికి నాటికి గోతుల్లేకుండా రహదారులను అభివృద్ధి చేస్తామని ప్రకటిం చండం నిధులు కేటాయిం చడంతో పనులు మొదలయ్యాయి. జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్. జీలీల్ ఆహ్మద్ పలు సార్లు ఈ సమస్యను స్దానిక శాససన సభ్యులు పాశం సునిల్ కుమార్ దృష్టి కి తీసుకొని వెళ్లి నిధులును కేటాయించి దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. జలీల్ ఆహ్మద్ బాష కృషిని కోట మండల ప్రజలుతో పాటు, పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు సైతం అభినందిస్తున్నారు. ఈ రోడ్డు పనులకు రూ 2 కోట్లు మంజారు చేయించారు. ఈ నిధులతో కోట ఆర్టీసీ బస్టాండు నుంచి గోపాల్ రెడ్డి విగ్రహం వరకు సిమెంట్ రోడ్డు అక్కడ నుంచి క్రాస్ రోడ్డు వరకు తారు రోడ్డు వేయనున్నారు.

## పేదల బడ్జెట్ కాదు... ఇది కార్పొరేట్ల బడ్జెట్



గూడూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ కాదని ఇది కార్పొరేట్ల బడ్జెట్ అని సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏ విధంగా ఏ మాత్రం ఉపయోగపడేగా లేదని సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్, సిపిఐ సీనియర్ నాయకులు టి. వెంకటరామిరెడ్డి, సిపిఐ నాయకులు ఎస్‌కె కాలేషా విమర్శించారు. గూడూరు మాయాబజారులోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జోగి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్లో అన్యాయం చేస్తూనే ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి కూడా ఈ బడ్జెట్ పై మాట్లాడకపోవడం అత్యంత దారుణమని వారన్నారు. రైతులకు ఏ మాత్రం సబ్సిడీ లేకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా ఇన్‌ఫుట్ కల్పించకపోవడం దారుణమని అలాగే ఖనిజ సంపద కార్పొరేట్లకు అప్పగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉందని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం చేయడం జరిగిందని, ఉపాధి హామీని నీరుగారుస్తున్నారని, బడ్జెట్ పై కరపత్రాలు వేయించి ప్రజలను చైతన్యం పరుస్తామన్నారు. ఈ నెల 20వ తేది గూడూరు పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బివి రమణయ్య, ఎస్. సురేష్, పుట్టా శంకరయ్య, పామంజి మణి, బి. చంద్రయ్య, ఆర్. శ్రీనివాసులు, గుర్రం రమణయ్య అడపాల ప్రసాద్, సిపిఐ నాయకులు జి. శశికుమార్, ఏంబేటి చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత చెరువు భూమిలో... హెచ్చరిక బోర్డులు ఏర్పాటు





అక్రమ వెంచర్లను పరిశీలించిన తహశీల్దారు

దొరవారిసత్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం అక్కరపాక గ్రామ పంచాయితీ చెరువు భూములను ఆక్రమించిన కొంత మంది భూ కబ్జాదారులు వెంచర్లు ఏర్పాటు చేస్తున్న విషయంపై వార్తా దినపత్రికలో ఈనెల 12 బుధవారం ప్రభుత్వ భూములు స్వాహా భూకబ్జాదారులు ఆక్రమించి వెంచర్లు ఏర్పాటు పంచాయితీ,రెవెన్య అధికారుల పనితీరుపై పలు ఆరోపణలు అనే వార్త ప్రచురితం అయిన విషయం తెలిసిందే. ఈ వార్తపై స్పందించిన దొరవారిసత్రం మండల తాహశీల్దారు అక్కరపాక చెరువు,చెరువు పోరంబోకు భూమి సర్వే నెం.23 భూమిలో అక్రమంగా ఏరాటు చేసిన వెంచర్లను పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కరపాక చెరువు,చెరువు పోరంబోకు భములు 31,23 హద్దులను పరిశీలించి చెరువు భూమిలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసినట్టుగా గుర్తించడం జరిగింది.అనంతరం గ్రామ రెవెన్యూ అధికారికి చెరువు భూమిలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. అక్కరపాక చెరువు భూమిలో ఆక్రమణలపై స్పందించిన తాహశీల్దారు ఆదివారం చెరువు పోరంబోకు మరియు చెరువు సర్వే నెం 31,23 స్ధలంలో హెచ్చరిక నోటీసు బోర్డులను ఏర్పటు చేయడం జరిగింది. దొరవారి సత్రం మండల తాహశీల్దారు శైలకుమారి స్పందించి వెంటనే అధికారులకు ఆదేశాలు జారీచేసి తమ చెరువు భూములను కాపాడుతున్నందుకు అక్కరపాక గ్రామ ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తపరుస్తున్నారు.

## ఇళ్ల నిర్మాణానికి 1429 దరఖాస్తులు...
## అర్హులను తేల్చే పనిలో అధికారులు

కోట,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : రెండోవిడత ప్రధానిమంత్రి అవాస్ మోజనలో ఇల్లు కోరుతూ దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను తేల్చే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.ఎంపిక పారదర్శంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం తో నిర్మాణానికి సంసిద్దంగా ఉన్న వారికే మంజారు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసి ఈ మేరకు అర్హులను గుర్తించే పనిలో పడ్డారు. పీఎంఏవై పథకంలో భాగంగా అర్హులందరికి పక్కా ఇళ్లు మంజారు చేసేందుకు ప్రభుత్వం ఇటీవల అన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిచింది. ఇప్పటి వరకు కోట మండలంలో 1429 దరఖాస్తులు అందినట్లు గృహనిర్మాణ శాఖ ఎఇ భాస్కర్ రావు చెప్పారు. ఇంకా వస్తూనే ఉన్నాయన్నారు. ఈనెల 26 వరకు దరఖాస్తు చేసుకొవచ్చున్నారు.గృహ నిర్మాణానికి ఇచ్చే సహాయం మెత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూ 4లక్షలు పెంచుతా మని ఎన్నికల హామీల్లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో పేదలు ముందుకొస్తున్నారు.

**ఇవి ఉంటనే :** మార్గదర్శకాలను అనురించి సమగ్ర సర్వే నిర్వహించాక తయారయ్యే అర్హుల జాబితా మేరకు ఇళ్లు మంజారు చేయనున్నారు. ల్యాడ్ పోజిషన్ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు, వంటి పత్రాలు తెలుపు రేషన్ కార్డు, వంటి పత్రాలు ఆన్‌లైన్‌లో చేయాలి. మరో వైపు గ్రామీణంలో రెండు సెంట్లు, స్థలాన్నిచ్చి వాటిలో ఇల్లు నిర్మించుకోవడానికి రూ 4లక్షలు మంజారుకు ప్రభుత్వం యెచిస్తోంది. ముందుగా సొంత స్దలాల్లో ఇళ్ల నిర్మాణానికి ఆసక్తి చూపుతున్న వారిలో అర్హులను నిగ్గు తేల్చి వారికి మంజారు ప్రక్రియ పూర్తి చేయనున్నారు. సర్వే నిష్పక్షపాతంగా జరుగుతుందని అర్హులందరికి ఇళ్లు మంజారు చేస్తామని ఎఇ భాస్కర్ రావు తెలిపారు.

## వాకర్స్ హెల్త్ క్లబ్‌చే గుండె జబ్బులపై అవగాహన



గూడూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగరాజుచే స్టేడియంలోని వాకర్స్ అందరికీ గుండెజబ్బుల జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. గుండె నొప్పి వచ్చినప్పుడు చాతి మీద ఎలా ప్రెస్ చేయాలి ఎంత సేపు చేయాలి అనేది (సిపిఆర్) డెమో ద్వారా చూపించారు. డైట్ ఎలా తీసుకోవాలి, ఎలాంటి ఆయిల్ వాడాలి, ప్రతి రోజూ వాకింగ్ చాలా అవసరమని, శరీరానికి వ్యాయామం రోజూ చేయడం ద్వారా గుండె నొప్పి కొంత వరకు నివారించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమణయ్య, కెవి హాస్పిటల్ డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ ప్రకాష్, వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, వసంత్, శర్మ, నిమ్మకాయల రవి, సేగు వెంకటేశ్వర్లు, భాషా, బొడ్డు కృష్ణయ్య, సురేష్, టీచర్ ఈతముక్కల రమణయ్య, రాజేంద్ర, రిటైర్డ్ ఆర్ఐ దాసు, వాకర్స్ పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన కురుగొండ్ల



వెంకటగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే పులికొండ రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి లోకేష్ రేణిగుంట విమానాశ్రయం చేరుకోగానే ఎమ్మెల్యే రామకృష్ణ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మంత్రితో ఎమ్మెల్యే పలు అంశాలను చర్చించారు.

## వైసిపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు : నేదురుపల్లి



వెంకటగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జోలికి అధికారులు టిడిపి నాయ కులు వస్తే సహించేది లేదని నియోజకవర్గ వైసిపి సమన్వ యకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మౌలిక ఆదేశాలతో అధికారులు, పోలీసులు వైసిపి వారిని ఇబ్బంది పెడితే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. నగరవనం ప్రారం భోత్స వ కార్యక్రమం శిలాఫలకంలో తిరుపతి ఎంపి పేరు లేకపోవడం సరికాదని తెలిపారు. ఇక ఇటీవల పట్టణంలో ఏర్పాటైన గురుమూర్తి పేరు శిలాఫలకంలో లేకపోవడం పై అధికారులు వివరణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ వ్యవహారంలో ప్రివిలేజ్ కమిటీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శాతరాని బాలయ్య, మండల పార్టీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, చింతల శ్రీనివాసులు రెడ్డి, వెందోటి కార్తిక్ రెడ్డి, మాజీ వైసిపి జిల్లా కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సి లర్లు శ్రీనివాసులు రెడ్డి, శంకరయ్య, వహీదా, నాయకులు దశరధరామిరెడ్డి, సతీష్, బండి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగతోనే ఆరోగ్యం : ఎంఈఓ



వెంకటగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : యోగాతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంఈఓ తోట వెంకటేశ్వర్లు తెలిపారు. తూర్పు వీధిలోని గ్రంథాలయంలో విద్యార్ధులకు పుస్తక పఠనం, యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మానసిక వైద్యాన్ని తట్టుకునేందుకు యోగా చేయాలని సూచించారు. సెల్ ఫోన్లు, టీవీలను పక్కన పెట్టి గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అల్లిశెట్టి అంజయ్య, సిబ్బంది లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## టిట్కో గృహాల వద్ద 29 వాహనాలు సీజ్



వెంకటగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : పట్టణం టిడ్కోగృహాల సముదాయాల్లో కార్డెన్ సర్చ్ నిర్వహించి 29 వాహనాలను సీజ్ చేసినట్లు సిఐ ఏవి రమణ తెలిపారు. టిట్కో గృహాల సముదాయంలో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి ఎస్ఐలు సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సుబ్బారావు, కామినేని గోపి, లక్ష్మి భవాని తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయ్యా.. బాగున్నావా!

### - వెంకయ్యనాయుడు ఆత్మీయ పలకరింపు



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : టిటిడి బోర్డు మాజీ సభ్యుడు వేనాటి రామ చంద్రారెడ్డిని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, చంద్రయ్యా.. బాగున్నావా అంటూ ఆత్మీయంగా పలకరించి క్షేమ సమాచారాలు తెలుసు కున్నారు. ఆదివారం వెంకయ్యనాయుడి మనవడి పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొనేందుకు రామ చంద్రారెడ్డి వెళ్లి వెంకయ్యనాయుడును కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చంద్రయ్యా.. బాగున్నావా గుడి బాగుందా అంటూ ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన రామచంద్రారెడ్డి.. అన్నా ప్రస్తుతం చెంగాళమ్మ గుడి సమీపంలోనే నూతనంగా శ్రీఅయ్యప్ప గుడి నిర్మించామని తెలియజేశారు. త్వరలోనే వీలు చూసుకొని సూళ్లూరుపేటకు వచ్చి గుడిని సందర్శిస్తానని వెంకయ్యనాయుడు చెప్పారు.

## వికలాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ

గూడూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల భవనంలో జేవివి సభ్యులు సుబ్బారావు, ఆనంద్ దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు కొండాగుంట హెడ్మాస్టర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జేసిసి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, సుబ్బారావు, ఆనంద్, నాగరాజు, చెంచు, నారాయణ, పురుషోత్తమరావు, ఇబ్రహీం, రజినికాంత్, సుమన్‌రెడ్డి, సురేష్, మాముడూరు రాధయ్య, విశ్రాంత ఉద్యోగి పురుషోత్తమ రావు, జ్ఞాన సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

## దండోరా కాలనీలో కార్డన్ సర్చ్

గూడూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: గూడూరులోని రెండవ పట్టణ పరిధిలోని దండోరా కాలనీలో 80 గృహాలు పలు వాహనాలను డిఎస్పి గీతా కుమారి ఆధ్వర్యంలో రెండవ పట్టణ సిఐ శ్రీనివాస్ కార్డన్ సర్చ్ ఆదివారం నిర్వహించారు. సరైన పత్రాలు లేని ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి గీతా కుమారి మాట్లాడుతూ ఎవరైనా అనుమానాస్పదంగా కనపడిన గంజాయి సంబంధిత సమాచారం తెలిసిన వెంకటనే పోలీసులు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్‌లో రెండవ పట్టణ సిఐ జె.శ్రీనివాస్, ఒకటో పట్టణ ఎస్ఐ తిరపతయ్య, రూరల్ ఎస్ఐ మనోజ్ పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా తానంకి నానాజీ జన్మదిన వేడుకలు



చిల్లకూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : చిల్లకూరు గ్రామంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న జ్యోతి వే బ్రిడ్జి వద్ద శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తానంకి నానాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ గజమాలతో, కేకులను కట్ చేసి అందరికీ పంచి పెట్టాడు. గూడూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తానంకి నానాజీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రక్తాన్ని స్వచ్ఛందంగా దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అరికట్ల మస్తాన్ నాయకుడు గుండాల లీలావతి, చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, పూడిపర్తి ప్రవీణ్‌రెడ్డి, జయ ప్రవీణ్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, జిలానీ భాష, దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, ఓడూరు సత్యనారాయణరెడ్డి, చెరుకూరు పద్మజ, మూగ శంకరయ్య, మేఘనూరు వెంకట కృష్ణయ్య, మేకల కుమార్, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పసిప్రాయంలో ప్రసవిస్తూ..పైలోకాలకు

### పలమనేరులో అమానుషం!

పలమనేరు,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : ఓ మైనర్ బాలిక పసిప్రాయంలో ప్రసవిస్తూ..పైలోకాలకు పోయిన అమానుష సంఘటన పలమనేరు రూరల్ మండలంలో చోటు చేసుకుంది.ఈ బాలిక గుట్టుచప్పుడు కాకుండా 9 నెలల గర్భాన్ని మోసింది. ఈ సంఘటన పలమనేరు నియోజకవర్గం, పలమనేరు రూరల్ మండలం టి.వడ్డూరు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పలమనేరు సిఐ నరసింహరాజు కథనం మేరకు..టి.వడ్డూరు గ్రామానికి చెందిన ఓ బాలిక (15) పెంగరగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది.ఈ నేపథ్యంలో బాలిక గత వారం రోజుల క్రితం బంగారుపాళ్యం మండలం గుంతూరు గ్రామంలోని తన సోదరి ఇంటికి వెళ్లింది.అయితే శనివారం బాలిక మూర్చవచ్చి పడిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా బాలిక 9నెలల గర్భిణీ అని పురిటినొప్పులు వస్తున్నాయని,బాలిక పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.శనివారం రాత్రి బాలిక చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మగబిడ్డకు జన్మనిచ్చి కోమాలోకి వెళ్లగా పుట్టిన బిడ్డ పరిస్థితి కూడా విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కోమాలో ఉన్న బాలిక ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు సిఐ తెలిపారు.దీనిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఆయన పేర్కొన్నారు.

## జీఓ విడుద లయ్యేవరకు.... తగ్గేదేలే!

తిరుపతి విద్య ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :ఎస్వీ వెటర్నరీ వర్సిటలో జూడాల సమ్మె 14వరోజుకు చేరింది. యూజీ,పీజీ, పీహెచ్ఎ ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థులకు గౌరవవేతనాన్ని పెంచాలంటూ నిరవధిక సమ్మె చేస్తున్న ఓపీ, ఓటీలను సైతం బహిష్కరించి నిరసనలు తెలుపుతున్నారు.ఇందులో భాగంగా ఆదివారం నెల్లూరు పర్యటన నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న విద్యా,ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కు వెటర్నరీ జూడాలు కలిసి తమ గోడును వివరించారు.అన్ని విభాగాలలో వైద్య విద్యార్థులకు ఇస్తున్న స్టైఫండ్ కు సమానంగా తమకు ఇవ్వాలని డిమాండు చేశారు. సుమారు వంద మందికిపైగా విద్యార్థులు ఆయనను కలసి వినతి పత్రం సమర్పించారు. త్వరలో జరిగే క్యాబినెట్ మీటింగ్ లో సంబంధిత మంత్రితో కలసి చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### -జీవో విడుదలయ్యేవరకు సమ్మె కొనసాగిస్తాం

మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించిన అనంతరం వెటర్నరీ జూడాలు మీడియాతో మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యను మంత్రికి వివరించా మని, పరిశీలించి క్యాబినెట్‌లో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గౌవర వేతనం పెంచేవరకు తాము సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది మంత్రులను కలసి విన్నవించామని కానీ సరైన స్పందన లేదని ఆవేధన వ్యక్తం చేశారు.వర్సిటీ అధికారులు విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా స్వంత వ్యాపకాలపై బిజీగా ఉన్నారని మండిపడ్డారు. ఇప్పటికే వర్సిటీ పరిధిలోని అన్ని పశువైద్యశాలలో ఓపీలు,ఓటీలు నిలిపివేశామని సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఎమర్జెన్సి సేవలను పూర్తి స్థాయిలో నిలిపివేస్తామని హెచ్చరిం చారు. గౌరవ వేతనం పెంచూతు ప్రభుత్వం జీవో విడుదల చేసే వరకు తగ్గే ప్రసక్తే లేదని నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తాం : డిఎం

వెంకటగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : రోడ్ రవాణా సంస్థ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తుందని డిపో మేనేజర్ రామకృష్ణ తెలిపారు. డిపోలో బస్సుల కండిషన్ మెరుగుపర్చుటలో భాగంగా, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా తరచూ మరమ్మతులు రాకుండా డిపో గారేజీ నందు ప్రతి రోజు టెస్ట్ చేస్తామని నిర్వహించిన్నట్లు తెలిపారు. ఏమన్నా లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్ది మంచి కండిషన్‌లో బస్సులను పెడతామని తెలిపారు. ఈ విషయమై ప్రయాణీకుల నుండి వచ్చు ఫిర్యాదులను కూడా పరిగణన లోనికి తీసుకుంటామని తెలిపారు.

## జర్మనీలో మృతి చెందిన ఇళ్ళత్తూరు వాసికి దహన క్రియలు



విజయపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: జర్మనీ దేశంలో మృతిచెందిన చిత్తూరు జిల్లా విజయపురం మండలం ఇళ్ళత్తూరు వాసి సుబ్రహ్మణ్యం కుమార్తె భార్గవి(35) కు ఆదివారం తమిళనాడులోని చెంగల్‌పట్టులో దహన క్రియలు నిర్వహించారు. వివరాలు ఇలా... మండలంలోని ఇళ్ళత్తూరుకు చెందిన సుబ్రహ్మణ్యం బ్యాంకు ఉద్యోగి. ఆయన కుమార్తె మృతురాలు భార్గవి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా జర్మనీలో స్థిరపడి, జర్మనీలో స్థిరపడ్డ తమిళనాడు రాష్ట్రం చెంగల్ పట్టుకు చెందిన శాస్త్రవేత్తతో 8 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కుటుంబం సజావుగా జరుగు తున్న సమయంలో వారం రోజుల క్రితం భార్గవి జ్వరంతో బాధపడుతూ ఆస్పత్రికి వెళ్లింది. పరీక్షలు నిర్వహించిన అనంతరం మెదడులో సమస్య ఉందని వైద్యులు ధృవీకరించారు. ఆమె అనారోగ్యంతో బాధపడుతూ 14న శుక్రవారం మృతి చెందడంతో 15న రాత్రి 10 గంటలకు చెన్నై విమానశ్రయానికి తీసుకొచ్చారు. ఆదివారం చెంగల్‌పట్టులో దహన క్రియలు నిర్వహించారు. ఆమె మృతదేహానికి సినీ దర్శకుడు, మాజీ మంత్రి భర్త సెల్వమణి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ దీప్త గోపిరాజు, ఎంపీటీసీ సరళ వెంకటేశులు,నాయకులు గోపి, రమేష్, శ్రీహరి, బాబురాజు, నాగేంద్ర, సురేష్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## శివయ్య సేవలో హోం మంత్రి పూజలు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మంత్రి రాక సందర్భంగా దక్షిణ గోపుర వద్ద ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో ఏర్పాట్లును అడుగుడుగునా పరిశీలించారు. ఆమెకు ఇఓ టి.బాపిరెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డిలు వివరించారు. శాసనసభ్యు డు సుధీర్‌రెడ్డి మంత్రికి ప్రతి ఏడాది నిధులు అలంకారాల పేరుతో లైటింగ్ పేరుతో భోజనం చేసారని వివరించారు. అలాగే క్యూలైన్లను ప్రత్యేకంగా పరిశీలించారు.ఆమెతో పాటు రంగినేని చెంచయ్యనాయుడు గాలి పుష్పావతి, కృష్ణయాదవ్,సుబ్రమణ్యం రెడ్డి,మిన్నల్‌రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి వేయిలింగాలకోన ఆలయం ముస్తాబు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : ఈనెల 21వ తేదీనుంచి జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలో భాగంగా కైలాసగిరుల్లో శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధ ఆలయంగా వెలసిన వేయిలింగాలకోన మహాశివరాత్రి ఉత్స వాలకు ముస్తాబవుతోంది. ఇప్పటికే ఆలయాన్ని చక్కని రంగవల్లులతో ముస్తాబులు చేస్తున్నారు. ప్రతి ఏడాది జరిగే శివరాత్రి ఉత్స వాలకు ఆ ఆలయానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఆకర్షిస్తున్న రంగవల్లులు గత 21 సంవత్సరాలుగా సొంత నిధులతో ప్రతి శివరాత్రికి మిత్రులందరు కలసి ఆలయంలో వెలసిన స్వామి వారికి తమ వంతుసాయంగా రంగవల్లులు సిద్ధం చేస్తారు. కార్యక్రమంలో మనోజ్ కుమార్, భాస్కర్, శ్రీను, వేమాల్‌రెడ్డి, శ్రీను, వెంకీలు పర్యవేక్షణ చేస్తారు. ఆలయ పూజారి తిరుమల ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు నిర్వహిస్తారు.

## గుడిమల్లం పరశురామేశ్వరాలయ
## ఆహ్వానపత్రిక అందజేత



శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : హోంశాఖమంత్రికి గుడిమల్లం పరశురామేశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు గుడిమల్లం ఆలయ మాజీ ఛైర్మన్ బత్తల గిరిబాబు నాయుడు, ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డితో కలసి అందించారు. ఈసందర్భంగా ఎంతో చారిత్రక ప్రాముఖ్యత ఉన్న ఆలయానికి వచ్చి దర్శనం చేసుకోవాలని ఆలయ మాజీ ఛైర్మన్ మంత్రికి తెలిపారు.

## కాంప్లెక్స్ మీటింగులతో ఉపాధ్యాయులకు ఇబ్బందులు

తొట్టంబేడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగుల పేరుతో ఉపాధ్యాయులను హింసించవద్దని ఏపిటీఎఫ్ తెలిపారు. ఈసందర్భంగా ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లాఅధ్యక్షులు బి.మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాల కాంప్లెక్స్ సమావేశాలకు ప్రత్యామ్నాయంగా క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగులు పేరుతో సరైన ప్రణాళిక సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులకు తీవ్రమైన ఇబ్బంది కలగజేయడం సరికాదన్నారు. జిల్లాలోని అత్యధిక పాఠశాలల్లో అంతర్జా సదుపాయం లేదని, ఒక్కస్టర్ పరిధిలో ఒకటి లేదా రెండు ఉన్నత పాఠశాలలు మాత్రమే ఉండడం వల్ల హాజరై అతికొద్ది మంది పాఠశాల సహాయకులు ఏడు గ్రూపులుగా విడదీయడం వల్ల ఒక గ్రూపులో ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే ఉండడం వల్ల బోధనభ్యాసన కృత్యాల గురించి చర్చకు చోటు లేదని తెలిపారు. అలాగే ఒకటి రెండు తరగతులు బోధించేవారికి మూడు నాలుగు తరగతులను బోధించే వారికి వేరు చేయడం కూడా సహేతుకం కాదని అభిప్రాయపడ్డారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరును తప్పనిసరిగా చేయడం ఉద్దేశ పూర్వకంగా సమావేశం ముగిసిన తర్వాత సకాలంలో హాజరు స్వీకరించక పోవడం వల్ల మహిళలు, సీనియర్ ఉపాధ్యాయులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులు గల వాళ్ళు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. రహదారి ప్రమాదాలు కూడా జరిగే ఇబ్బంది అలాగే జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిన్న జరిగిన సమావేశంలో లోపాలను తప్పనిసరిగా సరిచేయాలని సంబంధిత ప్రభుత్వధికారులను కోరారు.